**విశాలమైన ఇంట్లో హాయిగా కాపురం చేయాలని మధ్యతరగతి కలలు! అందుకు తమ ఆర్థిక పరిస్థితి సహకరించదు. ఆర్థిక శక్తిని పెంచుకునే కొద్దీ అట్నుంచి అక్కడికక్కడే పెరుగుతున్న అద్దె! అద్దె బాధ, ప్లస్ ఇల్లు దొరుకు బాధ కలిసి....గృహబాధ!**

అసలు ఇంతకూ చెప్పవచ్చే దేమంటే-మధ్యతరగతి మొగుళ్ళంతా ఇంతేనా?....లేక నా మొగుడొక్కడే పొద్దుపొడిచిందా-అనే సందేహ మొచ్చింది ఈమధ్య.

ఎందుకు సందేహ మొచ్చిందమ్మా: అనే సందేహం మీకు రాక ముందేచెప్పటం నా విధికదా మరి. అదే వస్తున్నా!

మేము వూరికి ఏడు కిలో మీటర్ల దూరంలో సయాన అద్దె కొంపలో సెమీ కులాసాగా వుంటున్నాం

మా సోదర బంధువుల బారినుంచి తప్పించుకోవటానికే ఇంత దూరానకొచ్చి వుంటున్నామని ఎద్దేవా చేసేవాళ్ళు లేక పోలేదు. ఉజ్జయినికి ఉత్తరాన మంత్రాల మర్రిక్రింద బొద్దుదేవర బొద్దు పగలగొట్టినాక ఏర్పడిన బిలంలో ఉన్నా. 'రాకన మానవు హాని. వృద్ధులు' అన్నట్లు వస్తుండి చుట్టాలు రాకమానరని. ఆ వచ్చిన వారికి స్పష్టపర్చాల్సిన పనిలేదు. (వారు రానే వచ్చారుగదా మరి.) చల్లకొచ్చి ముంత దాచినట్లు అసలు విషయం వదిలి సోది చెప్తున్నానని విసుగ్గా వుందా? వస్తున్నా.. అబ్బబ్బ!.... నాలుగు లైన్లు రాశానోలేదో ఆయన పిచ్చి వూహ. హాయి మాట దేవుడెరుగు అద్దెమాట చూద్దాం. ముందు రెండుగదులు, వెనక రెండుగదులు. ముందు కటకటాల వరండా, వెనక వంటిల్లూ వున్నాయి కాబట్టి వూరి మధ్యలో ఉన్న దానితో పోలిస్తే రెండువందల రూపాయలకి అది చాలా చౌకని మా ఆయన వాదన.


మాటవరసకి ఆయన చెప్పినది సరైనదేనని వొప్పుకున్నా ఏరోజూ బస్సులు ఇంక రావని రిక్షాలో వచ్చే ఈయన భోగాలకి నెలకి ఎంత అవుతుందోననే ఆలోచన ఏమైనా వుందా రిక్షావాడికి గిట్టుబాటు మాటేమోగాని వూళ్ళోనుంచి మాయింటికి ఒక్క ట్రిప్పు చార్జీతో ట్రైన్‌లో అయితే బెజవాడ వెళ్ళిరావచ్చు. మరి ఈ ఖర్చులు ఏ ఖాతాలో రాసేట్టు. మొగుణ్ణి దిద్దుకోలేనమ్మా. 'దేశానికి పెద్దా' అన్నట్టు-అయినా ఒకర్నని ఏం లాభంలే-నేను ఈయన్ని ఏ మాత్రం మార్చగలిగాను? కుని కుర్చీలో కూర్చొని ప్రకృతిని పరికిస్తూ వుంటాను ప్రకృతిని తిలకించటానికి ఇదేమన్నా కాశ్మీరా కులూనా-ఏమీ లేదు భయంతో చస్తున్నావు నువ్వు అంటారాయన.

భయంమాత్రం వుండదూ? ఈ దరిద్రపు బ్రతుకుల్లో నిత్యమూ భయమే గదండీమరి. ఊరికి దూరంగా ఒంటకోట మేడలా మా యిల్లు ఎవరన్నా వచ్చి ఏమన్నా ఎత్తుకుపోతేనో? అసలు ఎత్తుకు పోవడానికి ఏమన్నా వున్నాయంటారా? అది ఆ వచ్చేవాడికి తెలియదుగా మరి. ఆ వచ్చే వాడు "ప్రజా స్వామికపు" దొంగయి, వాడికి "జాతీయ"భావం కూడా వుంటే ఇంకా ఏం మిగిలేటట్టు. మిగలదు గాక మిగలదు.

ఏమి మిగిల్నా మిగలక పోయినా మా మామగారు కొనిపెట్టిన పట్టుచీరెల పైనే నా ప్రాణమంతా పెట్టుకు కూర్చుంటా

# గృహబాధ

## రమణి




మా 'డిప్పి'గాడు (మా కుమార రాజా లెండి)-బిషెట్ (బిస్కెట్లు) బిషెట్ అని గోలపెడుతున్నాడు. గ్రస్తాల కొద్దీ నవల్లు రాసిపారేసే వాళ్ళు ఎంత అవస్థలు పడతారోగాని. నాకిది ఒక పట్టాన తెమిలి చచ్చేట్టుగా లేదు మరి.

ఊరికి దూరంగా వున్నా తక్కువ అద్దెలో, ఎక్కువ సదుపాయాలతో, విశాలమైన ఇంట్లో హాయిగా ఉండవచ్చునని మా

అద్దె సంగతి అలా వుండగా ఇంక హాయి సంగతి చూద్దాం. చెప్పానుగా మా వరండాకి కటకటాలున్నాయని, అవి జైలు కటకటాలంత ప్రసిద్ధి కాకపోయినా నాపట్ల వాటిని అలాగే పోల్చవచ్చు.

ఎందుకంటే 364 రోజుల్లో రోజుకు 24 గంటల్లో ఆయన ఇంటి వద్దవున్న కాలాని మినహాయిస్తే మిగతా సమయమంతా కటకటాలకు తాళం బిడాయించు నని ఆయన ఆరోపణ.


ఇంతకూ ఏదో చెప్పబోయి యింకేదో చెబుతున్నట్లున్నా చెప్పాను గదండీ మా ఇల్లు నాలుగ్గదులది. అందులో ఒక గది యాభై రూపాయలకు అద్దెకివ్వాలని మా వారి నిర్ణయం. నా వంటరితనానికి, ఆయన రిక్షా చార్జీలకు, వగయిరాలకు హోలు

మొత్తం పరిష్కారంగా నాకూ నచ్చింది. అద్దెలో నాలుగో వంతు కలిసి రావడమే కాకుండా అప్పుడప్పుడూ టౌన్ మొహం చూసినట్లు, స్నేహితుల ఇళ్ళకు వెళ్ళినట్లూ వుంటుంది కదాని.

నాముచ్చట మూడు వారాలన్నా లేకుండానే చేసేశాడు మా యింటి వోనరు. అమ్మా, మరియు అయ్యా. మాకు పన్నులు పెరిగి పళ్ళురాలుతున్నపని అవుతున్నది. కాబట్టి ఒక్క యాభయి రూపాయలు అద్దె పెంచకపోతే నన్ను చంపుకు తిన్నట్టే. ఇది మీకు తప్పదు అని సవినయంగా మమ్మల్ని చంపుకు తినటంతో మొదలైంది చిక్కు.

ఈసారి మా ఆయన నాతో శిఖరాగ్ర సమావేశానికి కూర్చున్నాడు. మా ఆయన చాదస్తానికి నాకు చిర్రెత్తుకొచ్చి ఏమంటాడో చూద్దాం గదా అని నేనన్నాను. "పూళ్ళో అయితే ఇరుగ్గానే వుంటున్నాం కదా! పోనీయ్ ఇళ్ళు మారటమంటే మాటలా- మరోగది అద్దెకిద్దాం ఎదురింటి వాళ్ళు అడుగుతున్నారు కూడానూ అన్నా" అనగానే శ్రీవారు చాలా శాంతంగా ఒక చిరునవ్వునవ్వి. "బావుంది సతీ బావుంది. ఇన్నాళ్ళ సంసారంలో నీ వింత మంచి ఆలోచన ఏనాడైనా చెప్పావా? అలా చెప్పి వుంటే ఇప్పటికే పట్టుపీతాంబరాలతో కనకాభిషేకం చేయకపోయానా! కనీసం కనకాంబరాలతోనైనా నిన్ను అభిషేకించే వాడిని కదా సఖీ" అని కూర్చున్నచోటినుంచి కౌగలించుకోబోయారు. ఇంతలో వంటింట్లో కుక్కరు బోయ్‌మని పిలవగానే లోపలికి వెళ్ళాను. వచ్చి చూద్దునుగదా!

కళ్ళుమూసుకుని దివ్యమూర్తిలా బాచం పీట వేసుకుని. "ఏమోయ్- నాకింకొక ఆలోచన వచ్చింది, ముందుగది యాభయి



# బోరాక్రీమ్




**ఏంటిసెప్టిక్ పర్ఫ్యూమ్డ్ క్రీమ్**

ఈ ఏంటిసెప్టిక్ లేపనము – ఉదయము, సాయంత్రం రాసుకొనిన ఎడల, మీ చర్మానికి పోషణ కల్గించి, మెత్తగా, మృదువుగా వుంచి, మచ్చలను మరియు అంటు రోగములను మటు మాయంచేస్తుంది. ఇది సువాసన, పూలవంటి తాజాదనాన్ని రోజంతా మీకు కల్గిస్తుంది.

R.P.C/TEL.

ఫార్మా-మెడికొ (ఇండియా) ప్రై. లి. బొంబాయి-400060.





## శుభవార్త

శరీరంలో ఏ భాగంలోనైనా, వ్యాధి పేరేదైనా, అర్థం కాకపోయినా డా॥ ఎన్. ఎస్. రావు, M.B.H.,R.M.P. గారిని సంప్రదించవచ్చును.

గ్యాస్టిక్ ట్రబుల్స్, నరాల బలహీనత, పిల్లలు లేనివారికి మా ప్రత్యేక చికిత్స.

**యోగ్యతా పత్రములు కలవు నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు**

కడుపులో గాలి చేరుట. కడుపు నొప్పి. మూత్రవ్యాధులు. కీళ్ళవ్యాధులు. సీరుజబ్బులు. చర్మవ్యాధులు. సుఖవ్యాధులు. స్త్రీలకు కుసుమవ్యాధి మొదలైన వ్యాధులను కూడా వీరు చికిత్స చేయుదురు.

ఫిబ్రవరి నెల క్యాంపులు : 11వ తేదీ : నెల్లూరు. రాఘవ విహార్; 12వ తేది: గుంటూరు. ఉడిపి శ్రీకృష్ణభవన్. స్టేషన్ రోడ్; 13. 14 తేదీలు : రాజమండ్రి. శాంతినివాస్ (మెయిన్ రోడ్డు); 15. 16 తేదీలలో : వైజాగ్. బృందావన్ లాడ్జి; 17వ తేది : విజయవాడ. మోడరన్ కేఫ్ లాడ్జి. (గాంధీనగర్); 18 వ తేదీ : ఖమ్మం. మయూర్ కేఫ్. (శేషమహల్ లాడ్జి); 19వ తేదీ : వరంగల్. హోటల్ నటరాజ్. 20 వ తేదీ నుండి హెడ్డాఫీస్.

సంప్రదించు కాలం : ఉ॥ 7 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు.
పరీక్ష ఫీజు రు. 12/- చికిత్సకు అదనం.

### రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్

చింతలబస్తీ, 6_2_961, ఖైరతాబాద్,
హైదరాబాద్-500 004, (ప్రిమియర్ కేఫ్ సందులో)

SWASTIK


## కీల

వలకాని
వలపువె
న్నెల రేని లీల
అలసాల
సల వోక
అతి లోక చపల
కనుసన్న
ఒక చిన్న
కల్హార కీల
కార్చిచ్చు
రగిలించె
కలకాల మెదల !

—"పసుమర్తి"

రూపాయలకు ఇచ్చాంగదా! ఇప్పుడు వెనకగది ఇంకొకటి అద్దె కిద్దామంటున్నావూ-నే చెప్పేదేమంటే మిగిలిన రెండు గదులూ కూడా అద్దెకిచ్చేసి వరండాకి తడికలు కట్టేసి మనం వాడుకున్నట్లయితే నాలుగు × యాభై = రెండు వందలు వస్తాయి. అప్పుడు మనం అద్దెలేకుండా. వరండాలో వానరులా మిగిలిపోతాం. ఎలా వుంది మన అవిడియా." పొదుపు ప్రచారానికి పాతికకోట్లు కేటాయించిన ఆర్థిక మంత్రిలా, దేశ అవసరాలకు చాలకపోయినా విదేశీ మారకం కోసం ఎగుమతులను కేటాయిస్తున్న వాణిజ్య మంత్రిలాగా మా ఆయన విర్రవీగుతున్నాడు. చెప్పొద్దూ! నాకు నవ్వాలో ఏడవాలో తెలియలా! ఇప్పుడిస్తున్నది రెండు వందల రూపాయలు. ఇప్పుడే యాభయి పెంచిపోయాడు గదండీ? పోనీ మీరిదంతా చేసినాక మళ్ళీ అద్దె పెంచడని గ్యారంటీ ఏమిటి? అప్పుడు రోడు మీద డేరా వేసి, అతనికి అద్దె వసూలు చేసి పెడతారు గావును" అని నా ఉక్రోషం ఆగలా.

ఆయన క్షణంసేపు నా మొహంలోకి చూసి. సీరియస్‌గాచూసి "అలా ఏం జరగటానికి వీలులేదు. ఈ విషయం నేను తర్వాత ఆలోచిస్తాను. నీవు పోయి పడ్డించు ఆఫీస్‌కి టైమ్ అయింది" అని వెర్రి మొహం వేసుకొని బాత్ రూంకి దారి తీశాడు.

'కారును చెయ్యమంటే
కోతిని చేశావేమయ్యా' అంటే
కోతి కాదది 'మారుతి' అన్నాడట.
—అలావుంది మా ఆయన వ్యవహారం.

★